# వస్త్ర పరిశ్రమ.. వంద శాతం యాంత్రీకరణ

గ్రూప్-1 ప్రత్యేకం

జనరల్ ఎస్సే



## చేనేత కళలో భారత ప్రత్యేకత

- దాదాపు 21 లక్షల కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించే లక్ష్యంతో ప్రధానమంత్రి మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్క్ స్కీమ్ 2023 కింద ఏడు రాష్ట్రాలకు మొత్తం రూ. 4,445 కోట్లు కేటాయించడం ద్వారా సమీకృత వస్త్ర విలువల సముదాయాలను ఏర్పాటు చేస్తున్నారు.
- భారత జౌళి చేనేత పరిశ్రమలను ప్రపంచవ్యాప్త పోటీకి సిద్ధపరిచేందుకు ప్రభుత్వం రూ.10, 683 కోట్ల అంచనాతో ఉత్పత్తికి అనుసంధానించిన ప్రోత్సాహక పథకాన్ని కూడా ప్రారంభించింది.
- శతాబ్దాలుగా వివిధ సంస్కృతులకు చెందిన ప్రజలు చేనేత కళను ఆదరిస్తూనే ఉన్నారు.
- ఇది క్రియాత్మక నైపుణ్యమేగాక వివిధ వర్గాల సాంస్కృతిక గుర్తింపునకు దోహదపడే అపురూపమైన కళారూపం కూడా.
- చరిత్ర అంతటా తరతరాలుగా విభిన్నమైన చేనేత పద్ధతులను అమల్లోకి తెచ్చి సంప్రదాయ జ్ఞానాన్ని సంరక్షించడమే గాక విభిన్న సంస్కృతుల గొప్ప వారసత్వాన్ని ప్రతిబింబించాయి.
- చేనేత జీవనోపాధి సాధనంగానే గాక విభిన్న వర్గాలవారు తాము ప్రాతినిధ్యం వహించే వర్గానికి గర్వకారణమైన కళారూపంగా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నది.
- సంప్రదాయ చేనేత పద్ధతులు తరచుగా ఒక నిర్దిష్ట సంఘానికి చెందిన చరిత్ర, ఆచార వ్యవహారాలు, విశ్వాసాలతో లోతుగా పెనవేసుకుని ఉంటాయి.
- ఈ పద్ధతులను గుర్తించడం, వాటికి మద్దతు ఇవ్వడం వల్ల వాటికి సంబంధించిన సాంస్కృతిక విజ్ఞానం, సంప్రదాయాలను భవిష్యత్ తరతరాలకు అందిస్తుందని వారు విశ్వసిస్తారు.
- ఈ సంరక్షణ తమకు సంఘంలో గుర్తింపును చిరస్థాయిగా కొనసాగించగలదన్న భావాన్ని వారిలో పాదుగొల్పడానికి సాయపడుతుంది.
- నేతపని అనేక స్వదేశీ వర్గాలకు, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని అట్టడుగు వర్గాల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక అవకాశాలను అందిస్తుంది.
- ఇది వారి జీవనోపాధికి కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తుంది. వ్యక్తులు తమను, తమ కుటుంబాలను పోషించుకోవడానికి వీలు కల్పిస్తుంది.
- వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం, చేనేత వస్త్రాల విక్రయానికి మద్దతు ఇవ్వడం ద్వారా, దేశీయ కళాకారులు, వారి సంఘాల ఆర్థిక సాధికారతకు ఇది సహకరిస్తుంది.
- దేశ ఆర్థిక వ్యవస్థలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తుంది.
- వస్త్ర ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉండటమే గాకుండా ప్రపంచంలో రెండో అతి పెద్ద వస్త్ర ఎగుమతిదారుగా నిలిచింది.
- దేశ నూతన విదేశీ వాణిజ్య విధానం 2023, పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్క్ స్కీమ్ 2023 ద్వారా సృష్టించిన వస్త్ర ఉత్పత్తి, ఎగుమతుల వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉందని వస్త్ర పరిశ్రమకు చెందిన నిపుణులు భావిస్తున్నారు.
- దేశంలోని వస్త్ర పరిశ్రమ ప్రస్తుతం అనేక సవాళ్లు ఎదుర్కొంటుంది. సాంకేతికత అభివృద్ధి, పరిశోధనలు, ఆవిష్కరణలు, తాజా సాంకేతిక నైపుణ్యాల కొరత మొదలైన అంశాలు ఉత్పాదకతను ప్రభావితం చేస్తాయి.
- ఈ పరిశ్రమలో పనిచేసే కార్మికుల్లో సగం మందికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన నైపుణ్యాలు లేనేలేవు.
- ఆసియాలోని అనేక దేశాల్లోని టెక్స్‌టైల్ యూనిట్ల కంటే దేశంలోని టెక్స్‌టైల్ సంస్థలు మౌలిక సదుపాయాల పరంగా చాలా వెనుకబడి ఉండటమే గాకుండా నూతన సాంకేతికతలను స్వీకరించే విషయంలో నెమ్మదిగా నడుస్తున్నాయి.
- వస్త్రాలపై అధిక జీఎస్టీ, ఎగుమతి మార్కెట్‌లో ప్రపంచ ప్రమాణాలకు సంబంధించిన సవాళ్లు, వస్త్రోత్పత్తిలో బాల కార్మికుల వంటి అంశాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న వస్త్ర పరిశ్రమకు ఆటంకాలుగా కనిపిస్తున్నాయి.

**దేశంలోని వస్త్ర పరిశ్రమ ఎన్నో శతాబ్దాల నుంచి గొప్ప చరిత్రను కలిగి ఉంది. వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉపాధి కల్పించే రంగాల్లో చేనేత రంగానిది రెండో స్థానం. ప్రస్తుతం వస్త్ర పరిశ్రమ ద్వారా దాదాపు నాలుగున్నర కోట్ల మంది ప్రత్యక్షంగా, ఆరు కోట్ల మంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. ఆధునీకరించిన మగ్గాలను ప్రవేశపెట్టడంతో ఉత్పాదకత గణనీయంగా పెరిగింది. ఆ వివరాలు సంక్షిప్తంగా...**

## పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్కు పథకం

- తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి ఏడు రాష్ట్రాలకు వచ్చే ఐదేళ్లలో రూ.4,445 కోట్లతో పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్క్ పథకం-2023ను అమలు చేస్తుండటం గమనార్హం.
- ఈ పథకం కింద స్పిన్నింగ్, వీవింగ్, ప్రాసెసింగ్, డైయింగ్, ప్రింటింగ్ నుంచి టెక్స్‌టైల్ తయారీ వరకు అన్ని కార్యక్రమాలు ఒకే సైట్‌లో నిర్వహించే విధంగా వస్త్ర విలువను పెంచే సమీకృత వస్త్రోత్పత్తి విభాగాల సముదాయాల ఏర్పాటుకు మంచి అవకాశాన్ని కల్పిస్తుంది.
- ఇలా ఒక్కో మెగా టెక్స్‌టైల్ పార్కు ద్వారా ప్రత్యక్షంగా లక్ష మందికి, పరోక్షంగా రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.
- ఉపాధి అవకాశాల సృష్టితో అంతర్జాతీయ వస్త్ర మార్కెట్‌లో దేశీయ తయారీదారులకు సమాన అవకాశాలు లభిస్తాయి. దీంతోపాటు 2023, ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తున్న నూతన ఎఫ్‌టీపీ కింద వస్త్ర పరిశ్రమ ప్రత్యేక ప్రోత్సాహకాలను పరిశీలిస్తే ఎగుమతుల వృద్ధికి తోడ్పడే మౌలిక సామగ్రి కింద ప్రయోజనాలను పొందడానికి పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్క్ పథకాన్ని అదనంగా జోడించారు.
- ఎగుమతి ఉత్తర్వులను సత్వరమే అమలు చేయడం కోసం స్వీయ ప్రకటన ప్రాతిపదికన దుస్తులు, వస్త్ర ఎగుమతుల కోసం స్పెషల్ అడ్వాన్స్ ఆథరైజేషన్ స్కీమ్‌ను పొడిగించారు.
- వస్త్ర పరిశ్రమకు భారత ప్రభుత్వం 100 శాతం యాంత్రీకరణను (ఆటోమేషన్) అనుమతించింది.
- ఎగుమతి చేసే వస్తువులపై పన్ను రాయితీలకు వీలు కల్పించేందుకు 2023, మార్చి 23 నుంచి అమల్లోకి వచ్చిన డ్యూటీ డ్రా బ్యాక్ పథకం కింద వస్త్ర పరిశ్రమకు సంబంధించిన ఎగుమతులపై ప్రభుత్వం అనేక ప్రయోజనాలను అందిస్తుంది.
- విదేశీ వాణిజ్యాన్ని పెంచడానికి, ఎగుమతి ఉత్పత్తులపై సుంకాలు, పన్నుల మినహాయింపు కింద చీరలు, లుంగీలతో సహా వస్త్ర పరిశ్రమకు సంబంధించిన 18 వస్తువులకు డీటీకే పథకం కింద ప్రయోజనాలు కల్పిస్తున్నారు.
- 2023, ఏప్రిల్ 11న టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ ప్రపంచ ప్రమాణాల ప్రకారం 31 జియో టెక్స్‌టైల్, 12 రక్షిత వస్త్ర ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి తగిన నాణ్యత ప్రమాణాల నియంత్రణ ఉత్తర్వులను జారీ చేసింది.

## వస్త్ర పరిశ్రమ తోడ్పాటు

- ప్రస్తుతం వస్త్ర పరిశ్రమ దేశ మొత్తం స్థూల జాతీయోత్పత్తిలో రెండు శాతం కంటే ఎక్కువగా, విలువ పరంగా లెక్కిస్తే మొత్తం జాతీయ పారిశ్రామిక ఉత్పత్తిలో ఏడు శాతం వాటాను కలిగి ఉంది.
- ప్రపంచ రెడీమేడ్ గార్మెంట్ మార్కెట్‌లో దేశం తన ఆధిపత్యాన్ని నెలకొల్పుకోవడానికి సిద్ధంగా ఉంది.
- భారత్ నుంచి జరిగే మొత్తం వస్త్ర, దుస్తుల ఎగుమతుల్లో అత్యధికంగా అంటే దాదాపు 27 శాతం అమెరికాకే వెళ్తున్నాయి.
- దీని తర్వాత సుమారు 18 శాతం యూరోపియన్ యూనియన్‌కు, 12 శాతం బంగ్లాదేశ్‌కు, మరో ఆరు శాతం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు ఎగుమతి అవుతున్నాయి.
- ఇలాంటి పరిస్థితుల్లో వస్త్ర రంగంలో నాణ్యమైన ఉత్పత్తి, ఎగుమతులు, ఉపాధి వృద్ధిని నిర్ధారించడానికి దేశంలో వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.
- బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలకు ఇస్తున్న ప్రాధాన్య రాయితీల కారణంగా దేశంలో వస్త్ర రంగంలో ఎగుమతులు దెబ్బతిన్నాయి.
- బంగ్లాదేశ్ చైనీస్ నూలును దిగుమతి చేసుకొని దానితో తమ దేశంలోని కార్మికులను ఉపయోగించి వస్త్రాలు తయారు చేస్తుంది.
- ఇలా తయారు చేసిన వాటినే ఎలాంటి దిగుమతి సుంకం లేకుండా భారదేశానికి ఎగుమతి చేస్తుంది.
- బంగ్లాదేశ్‌కు ఇస్తున్న సుంకాల రాయితీ భారత్‌లోకి చైనా వస్త్రాల పరోక్ష ప్రవేశాన్ని సులభతరం చేస్తుంది.
- చైనా మరికొన్ని దేశాల నుంచి భారత్‌లోకి చౌకగా దిగుమతి అవుతున్న వస్త్రాలు కొన్ని ప్రాంతాల్లో దేశీయ వస్త్ర పరిశ్రమను దెబ్బతీస్తున్నాయి.
- వర్ధమాన మార్కెట్‌గా ఉన్న భారత్, వస్త్ర దిగుమతి చేసుకునే దేశాలు విధించే సుంకాల ఖర్చును కూడా ఎదుర్కొంటుంది.
- శ్రీలంకతోపాటు అనేక ఆఫ్రికన్ తదితర దేశాలు ఎలాంటి సుంకాలు లేకుండానే ప్రపంచ వ్యాప్తంగా వివిధ మార్కెట్‌లకు చేరుకోగలుగుతున్నాయి. ఫలితంగా భారతీయ వస్త్రాలు విదేశీ మార్కెట్లలో పోటీ తక్కువైనట్లు కనిపిస్తుంది.
- ప్రపంచ స్థాయిలో సరఫరా సముదాయాల్లో చేనేత పనిని ఏకీకృతం చేయడం సవాళ్లతో పాటు అవకాశాలనూ అందిస్తుంది.
- ప్రపంచ సరఫరా గొలుసుల్లో చేనేతను ఏకీకృతం చేయడం ద్వారా స్థిరమైన ఉత్పత్తి స్థావరాల ఏర్పాటు పద్ధతులను ప్రోత్సహించడానికి అవకాశం ఉంది.
- నేరుగా స్థానిక రైతులు, ఉత్పత్తిదారులతో కలిసి పని చేయడం, న్యాయమైన వాణిజ్య సూత్రాలను అమలు చేయడం, పర్యావరణ అనుకూల ముడి పదార్థాలకు ప్రాధాన్యతనిచ్చే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం వంటి చర్యలు ఇందులో ఇమిడి ఉన్నాయి.
- ఇటువంటి పద్ధతులు చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా సరఫరా సంస్థల సముదాయాల మొత్తం సుస్థిరతకు, సమగ్రతకు దోహదం చేస్తాయి.
- ఉత్పాదకతను పెంచడానికి వస్త్ర పరిశ్రమలో సాంకేతికత అభివృద్ధిపై దృష్టి పెట్టడం, చేనేత సామర్థ్యాన్ని పెంచడం అవసరం.
- రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా నూలు ధరలను నిర్ణయించడం ద్వారా వస్త్ర రంగ మార్కెట్‌ను నిర్ణయించడంతో వస్త్ర రంగ మార్కెట్‌ను విస్తరించేందుకు మూలధన రాయితీలు కల్పించడం, పరిశ్రమల సమస్యలపై ఏకగవాక్ష విధానంలో పరిష్కారాన్ని అందించడం, వార్షిక ప్రాతిపదికన నూలుపై స్థిరమైన ధరను కల్పించడం తప్పనిసరి అవుతుంది.
- యువ పారిశ్రామికవేత్తలను వస్త్ర రంగం వైపు ఆకర్షించడానికి మరిన్ని రుణాలు అందించడం, రాయితీలను కల్పించడం, వస్త్ర పరిశ్రమలో పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను విస్తరించడం, ఆధునికి యుగ నైపుణ్యాలతో శ్రామిక శక్తికి శిక్షణ ఇవ్వడం వంటివి ఇందులో ఉంటాయి.
- భారతీయ వస్త్ర ముద్రలకు అనుగుణంగా తమ ఉత్పత్తులను భారత మార్కెట్లో అంతర్జాతీయ వాణిజ్య ముద్రలతో పోటీ పడటానికి మరింత మద్దతు ఇవ్వాలి. దీంతో పాటు విదేశీ విపణిలో భారతీయ ఎగుమతిదారుల కోసం బలమైన వినియోగదారుల నిర్వహణ పద్ధతులను (కస్టమర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లను) అభివృద్ధి చేయడానికి, ప్రపంచ వస్త్ర వ్యాపారుల నమ్మకాన్ని గెలుచుకోవడానికి వస్త్ర ఎగుమతిదారులకు తగిన శిక్షణ ఇవ్వడంపై మరింత శ్రద్ధ వహించాల్సి ఉంటుంది.

'యోజన' సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### సెంట్రల్ బ్యాంక్‌లో...

**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 1000
- పోస్టులు: క్రెడిట్ ఆఫీసర్ (జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్/స్కేల్-1)
- అర్హతలు: కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత
- వయస్సు: 20-30 ఏండ్ల మధ్య ఉండాలి
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 20
- వెబ్‌సైట్: https://centralbankofindia.co.in

### ఎస్‌వీఎన్ఐఆర్‌టీఆర్‌లో...

**స్వామి వివేకానంద నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిహాబిలిటేషన్ ట్రెయినింగ్ అండ్ రీసెర్చ్ (ఎస్‌వీఎన్ఐఆర్‌టీఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 14
- పోస్టులు: జీడీఎంవో, అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్, కన్సల్టెంట్ లెక్చరర్ తదితరాలు
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: ఫిబ్రవరి 21, 25, మార్చి 4, 14
- వెబ్‌సైట్: https://crcranchi.nic.in

### ఎన్‌టీపీసీలో..

**ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 475
- పోస్టులు: ఇంజినీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ
- విభాగాలు: మెకానికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్, మైనింగ్, ఎలక్ట్రానిక్స్/ఇన్‌స్ట్రుమెంటేషన్
- ఎంపిక: కనీసం 65 శాతం మార్కులతో ఇంజినీరింగ్ డిగ్రీతోపాటు గేట్-2024 స్కోర్ తప్పనిసరి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 13
- వెబ్‌సైట్: https://ntpc.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, జనరల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేశంలో అత్యధిక జీవ వైవిధ్యం గల ప్రాంతాలు ఏవి?



గ్రూప్-డి ప్రత్యేకం

జాగ్రఫీ

**1. కిందివాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.**
1. భూ ఉపరితలంపై ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సహజ సంపద అడువులు
2. అడవులను అధ్యయనం చేసే శాస్త్రాన్ని అటవీ శాస్త్రం అంటారు
3. ఐక్యరాజ్యసమితి ఏ సంవత్సరాన్ని ప్రపంచ అటవీ సంవత్సరంగా ప్రకటించింది
4. 2012, మార్చి 21ని తొలి ప్రపంచ అటవీ దినోత్సవంగా యూఎన్‌వో ప్రకటించింది

**2. కింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి.**
1. 1894, అక్టోబర్ 19న బ్రిటిష్ వారు మొదట అటవీ విధానాన్ని రూపొందించారు
2. 1927లో బ్రిటిష్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మొదటి అటవీ చట్టం చేసింది
3. 1952లో భారత ప్రభుత్వం మొదట అటవీ విధానాన్ని రూపొందించి చట్టం చేసింది
4. పైవన్నీ సరైనవి

**3. కింది వాటిలో ప్రభుత్వ ఆధీనంలో ప్రత్యక్షంగా ఉండి అధికంగా విస్తరించి ఉన్న అడవులు ఏవి?**
1. రిజర్వ్ ఫారెస్ట్ 2. రక్షిత ఫారెస్ట్
3. కేటాయించిన ప్రాజెక్ట్
4. ఏదీకాదు

**4. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌ను ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?**
1. 1956 2. 1966
3.1973 4.1954

**5. కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. గరిష్ఠ అటవీ విస్తీర్ణం గల రాష్ట్రం | 1. మధ్యప్రదేశ్ |
| బి. కనిష్ఠ అటవీ విస్తీర్ణం గల రాష్ట్రం | 2. హర్యానా |
| సి. కనిష్ఠ అటవీ శాతం గల రాష్ట్రం | 3. మిజోరం |
| డి. అత్యధిక అటవీ శాతం గల కేంద్రపాలిత ప్రాంతం | 4. లక్షదీవులు |
| 5. కనిష్ఠ అటవీ విస్తీర్ణం గల కేంద్రపాలిత ప్రాంతం | 5. డయ్యూ డామన్ |

1. ఎ-5, బి-4, సి-3, డి-2, ఇ-1
2. ఎ-1, బి-2, సి-5, డి-3, ఇ-4
3. ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
4. ఎ-2, బి-3, సి-4, డి-1, ఇ-5

**6. కింది వాటిలో మాంగ్రూవ్ అడవులు కలిగిన రాష్ట్రాల్లో సరైనది ఏది?**
1. భాతర్‌కానియా-ఒడిశా 2. కుందంపూర్ - కర్ణాటక
3. రత్నగిరి-మహారాష్ట్ర 4. పైవన్నీ సరైనవి

**7. కిందివాటిలో సరికాని జత ఏది?**
1. ఇసుకలో పెరిగే మొక్కలు- సామోఫైట్స్
2. ఆమ్ల నేలల్లో పెరిగే మొక్కలు- ఆక్సాలోఫైట్స్
3. నీడలో పెరిగే మొక్కలు- క్రయోఫైట్స్
4. శిలలపై పెరిగే మొక్కలు -లిథోఫైట్స్

**8. 1952 జాతీయ అటవీ చట్టం ప్రకారం మొత్తం దేశ భూభాగంలో ఉండవలసిన అటవీ శాతం 33.3శాతం కాగా ప్రస్తుతం దేశ భూభాగంలోని అడవుల శాతం?**
1. 20.05 శాతం 2. 21.54 శాతం
3. 24.39 శాతం 4. 22.9 శాతం

**9. దేశంలో అతిపెద్ద అరణ్యాలుగా పిలిచే షోల్యాస్ అరణ్యాలు ఏ ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి?**
1. మిష్మి కొండలు
2. అన్నమలై కొండలు
3. షెరావాయి కొండలు
4. బాబా బుడాన్ కొండలు

**10. సమశీతోష్ణ గడ్డి భూములకు సంబంధించి ప్రాధాన్యం కలిగిన అంశాలు ఏవి?**
1. ప్రపంచ రొట్టెల గంప- ప్రయరీలు (ఉత్తర అమెరికా)
2. ఆల్ఫా- ఆల్ఫా గడ్డికి ప్రసిద్ధి - పంపాలు (దక్షిణ అమెరికా)
3. ''కిర్గిస్'' జాతి ప్రజలు ప్రధానంగా నివసించే ప్రాంతాలు - స్టెప్పీలు(మలేషియా)
4. పైవన్నీ

**11. కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. సవన్నాలు | 1. బ్రెజిల్ |
| బి. లానోలు | 2. ఉరుగ్వే |
| సి. కంపాలు | 3. వెనెజులా |
| డి. గ్రాండ్‌చాకో | 4. ఆఫ్రికా |

1. ఎ-4, బి-3, సి-1, డి-2
2. ఎ-1, బి-2, సి-3, డి-4
3. ఎ-3, బి-2, సి-1, డి-4
4. ఎ-2, బి-3, సి-4, డి-1

**12. 'వేటగాళ్ల స్వర్గలోకం'గా ప్రసిద్ధి చెందిన గడ్డి భూములు ఏవి?**
1. స్టెప్పీలు 2. సవన్నాలు
3. ప్రయరీలు 4. కంపాలు

**13. నేషనల్ వేస్ట్‌ల్యాండ్ డెవలప్‌మెంట్ బోర్డును ఎప్పుడు ఏర్పాటు చేసారు?**
1. 1980 2. 1982
3. 1985 4. 1995

**14. దక్షిణ భారతదేశంలో అత్యధిక శాతం అటవీ ప్రాంతం కలిగి ఉన్న రాష్ట్రం?**
1. తమిళనాడు 2. కర్ణాటక
3. కేరళ 4. తెలంగాణ

**15. సుగంధ ద్రవ్యాల్లో ఉపయోగించే ఆల్పైన్ జాతి 'బ్రహ్మకమలం' ఏ ప్రాంతంలో పెరుగుతుంది?**
1. పశ్చిమ హిమాలయాలు
2. సిక్కిం హిమాలయాలు
3. పశ్చిమ కనుమలు
4. అరకాన్ యోమా పర్వతాలు

**16. కింది వాటిని పరిశీలించండి.**
1. ప్రపంచ అటవీ విస్తీర్ణం కలిగి దేశాల పరంగా భారత్ 10వ స్థానంలో కలదు
2. ప్రపంచ అటవీ విస్తీర్ణం పరంగా భారత అటవీ విస్తీర్ణం శాతం 1.85
3. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా అడవులను, అడవి జంతువులను రక్షించాలనే ఆదేశ సూత్రాన్ని రాజ్యాంగంలో ప్రవేశపెట్టారు
4. కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ప్రస్తుతం - ప్రకాశ్ జావడేకర్
1. 1, 2 సరైనవి 2. 1, 3, 4 సరైనవి
3. 1, 2, 3, 4 సరైనవి
4. 1, 2, 4 సరైనవి

**17. తెలంగాణలోని అడవులు ప్రధాన లక్షణం ఏది?**
1. వెడల్పు ఆకులను కలిగి వేగంగా పెరిగే అడవులు
2. శుష్క సతత హరిత అడవులు
3. అర్ధశుష్క సతతహరిత అడవులు
4. అనార్ద్ర శుష్క ఆకురాల్చే అడవులు

**18. నిర్మల్ కొయ్య బొమ్మల కోసం ఉపయోగించే కర్ర ఏది?**
1. సాల్‌కర్ర 2. టేకు కర్ర
3. పునికి కర్ర 4. గంధపు కర్ర

**19. సరైన దాన్ని గుర్తించండి.**
1. గహిర్‌మాతా మొసళ్ల పరిరక్షణ కేంద్రం- ఒడిశా
2. గుండి జాతీయ పార్కు- చెన్నై
3. నాగర్‌హల్ జాతీయ పార్కు- కర్ణాటక
4. పిన్‌లోయ నేషనల్ పార్కు- సిక్కిం
1. 1, 2, 4 సరైనవి 2. 1,2,3 సరైనవి
3. 2, 3 సరైనవి 4. పైవన్నీ

**20. జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. బేట్లా జాతీయ పార్కు | 1. జార్ఖండ్ |
| బి. బందీపూర్ జాతీయ పార్కు | 2. కర్ణాటక |
| సి. మాద్వా జాతీయ పార్కు | 3. ఉత్తర ప్రదేశ్ |
| డి. మానస జాతీయ పార్కు | 4. అసోం |
| ఇ. సిమ్లిపాల్ టైగర్ రిజర్వ్ | 5. ఒడిశా |

1. ఎ-1, బి-3, సి-2, డి-5, ఇ-4
2. ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
3. ఎ-2, బి-3, సి-1, డి-4, ఇ-5
4. ఎ-3, బి-4, సి-2, డి-5, ఇ-1

**21. క్షారత్వాన్ని తట్టుకొని పెరిగే ప్రాంతాల్లోని సతత హరిత అరణ్యాలు కింది ఏ ఉద్భిజ ప్రాంతంలో అంతర్భాగం అయి ఉన్నవి?**
1. ఉష్ణ మండల సతత హరిత అరణ్యాలు
2. మాంగ్రూవ్ అరణ్యాలు
3. అనార్ద్ర సతత హరిత అరణ్యాలు
4. అర్ధ ఆకురాల్చే అరణ్యాలు

**22. కింది వాటిని పరిశీలించండి.**
ప్రతిపాదన (ఎ) : సాధారణ వర్షపాతం, గరిష్ఠ ఉష్ణోగ్రత కలిగి ఉండే ప్రాంతంలోని అరణ్యాలు వేసవి కాలంలో ఆకులను రాల్చుతాయి
కారణం (ఆర్): ఉష్ణమండల అర్ధశుష్క శీతోష్ణస్థితుల్లో పెరిగే వృక్షాలు వేసవిలో బాష్పోత్సేక ప్రక్రియను నియంత్రించడానికి వాటి ఆకులను రాల్చుతాయి
1. ఎ, ఆర్ నిజమైనవి, ఎ కు ఆర్ సరైన వివరణ
2. ఎ, ఆర్ నిజం కాని, ఎ కి ఆర్ సరైన వివరణ కాదు
3. ఎ నిజమైనది, ఆర్ తప్పు
4. ఎ మాత్రమే నిజం కాదు, ఆర్ నిజమైనది

**23. సరికాని అంశాన్ని గుర్తించండి.**
1. వ్యవసాయ భూముల్లో పంటలతో పాటు వృక్షాల పెంపకాన్ని ''ఆగ్రోఫారెస్ట్రీ'' అంటారు.
2. గ్రామీణ స్థాయిలో ప్రజల సహకారంతో అడవులను అభివృద్ధి చేయడం కమ్యూనిటీ ఫారెస్ట్రీ
3. కలపనిచ్చే వృక్షాలను పెంచే విధానం- సిల్వికల్చర్
4. K.M మున్షి దేశంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని 1951లో ప్రారంభించారు

**24. కింది వాటిలో సరియైనవి ఏవి?**
ఎ. జాతీయ అటవీ పరిశోధనా సంస్థ- డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్)
బి. ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ - భోపాల్ (మధ్యప్రదేశ్)
సి. ఉష్ణమండల అడవుల పరిశోధనా సంస్థ -జబల్‌పూర్
డి. సామాజిక అడవులు పరిశోధనా సంస్థ -అలహాబాద్
1. ఎ, సి సరైనవి
2. ఎ, బి, డి సరైనవి
3. ఎ, బి, సి, డి సరైనవి
4. బి, డి సరైనవి

**25. దేశంలోని బన్నేర్‌ఘట్ట టైగర్ రిజర్వ్, బందీపూర్ టైగర్ ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో కలదు?**
1. అసోం 2. బీహార్
3. మధ్యప్రదేశ్ 4. కర్ణాటక

**26. కింది వాటిలో సరైనవి?**
1.1986లో దేశంలోని మొదటి బయోస్పియర్ రిజర్వును నీలగిరి వద్ద ఏర్పాటు చేశారు
2.నీలగిరి జీవావరణ రక్షిత ప్రాంతం తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తరించి ఉంది
3. దేశంలో 18 బయోస్పియర్ రిజర్వ్‌లు కలవు. అందులో 18వది పన్నా బయోస్పియర్ 4. పైవన్నీ సరైనవి

**27. దేశంలో అత్యధిక జీవ వైవిధ్యం గల ప్రాంతాలు ఏవి?**
1. ఆగస్త్యమలై కొండలు- కేరళ
2. సిమ్లిపాల్ జాతీయపార్క్- ఒడిశా
3. తూర్పు హిమాలయాలు
4. పైవన్నీ సరైనవి

**28. కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖ జాతీయ వారసత్వ జంతువుగా ఏనుగును ఏ తేదీన ప్రకటించింది?**
1. 2010- అక్టోబర్ 22
2. 2009- నవంబర్ 28
3. 2010 - అక్టోబర్ 2
4. 2001-జనవరి 26

**29. దేశంలో గరిష్ఠ వర్షపాతం సంభవించే ప్రాంతాల్లో అభివృద్ధి చెందే సతతహరిత అరణ్యాలు విస్తరించి ఉన్న ప్రాంతాలు ఏవి?**
1. అండమాన్ నికోబార్ దీవులు
2. పశ్చిమ కనుమలు
3. ఈశాన్య రాష్ట్రాలు 4. పైవన్నీ

**30. జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. భారతదేశంలో వ్యన్యమృగ సంరక్షణ చట్టం | 1. 2003 |
| బి. జాతీయ అటవీ సంరక్షణ చట్టం | 2. 2006 |
| సి. జాతీయ అటవీ కమిషన్ | 3. 1972 |
| డి. నూతన అటవీ పర్యావరణ విధానం | 4. 1980 |

1. ఎ-3, బి-4, సి-1, డి-2
2. ఎ-3, బి-1, సి-4, డి-2
3. ఎ-4, బి-3, సి-2, డి-1
4. ఎ-1, బి-2, సి-3, డి-4

**31. దేశంలో 49వ టైగర్ రిజర్వ్ అయిన 'ఓరంగ్ టైగర్ ప్రాజెక్ట్'ను ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేశారు?**
1. అరుణాచల్ ప్రదేశ్ 2. అసోం
3. మేఘాలయా 4. సిక్కిం

**32. దేశంలో వన నిర్మూలనకు వ్యతిరేకంగా 1973లో ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో ''చిప్కో ఉద్యమాన్ని'' ప్రారంభించిన వ్యక్తి ఎవరు?**
1. పాండురంగ హెగ్డే
2. సుందర్‌లాల్ బహుగుణ
3. చాందీ ప్రాసార్ బిట్టా
4. కన్యామ్యాలాల్ మున్షీ

**33. దేశంలో అత్యధికంగా విస్తరించి ఉండి, గరిష్ఠ వాణిజ్య విలువ కలిగి ఉండే అరణ్యాలు ఏవి?**
1. టైడల్ అరణ్యాలు
2. రుతుపవన ప్రాంతపు అరణ్యాలు
3. ఆకురాల్చే అరణ్యాలు 4. 2, 3

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.4 | 2.4 | 3.1 | 4.3 |
| 5.4 | 6.4 | 7.3 | 8.3 |
| 9. 2 | 10.4 | 11.1 | 12.2 |
| 13.3 | 14.3 | 15.1 | 16.3 |
| 17.4 | 18.3 | 19.2 | 20.2 |
| 21.2 | 22.1 | 23.4 | 24.3 |
| 25.3 | 26.4 | 27.4 | 28.1 |
| 29.4 | 30.1 | 31.2 | 32.3 |
| 33.4 | | | |

ఆంజనేయులు
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్